# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 7

మంగళవారం, మే 13, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కాళేశ్వరంకు ముఖ్యమంత్రి

జయశంకర్ భూపాలపల్లి మే 12, (వాయిస్ టుడే): : దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అద్భుతమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు

- మిగతా 2వ పేజీలో

# సైనిక శౌర్య పరాక్రమాలకు సెల్యూట్



## మన మహిళల సిందూరం తుడిచివేసిన వారికి బుద్ధి చెప్పడానికే 'ఆపరేషన్ సిందూర్': ప్రధాని మోదీ

- ఢిల్లీలో ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగం
- పహల్గామ్ దాడి, తదనంతర పరిణామాలపై వివరణ
- ఆపరేషన్ సిందూర్ తర్వాత
- తొలిసారి మీడియా ముందుకు వచ్చిన ప్రధాని

దిల్లీ: భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. నవ యుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండెపైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన సోమవారం రాత్రి 8 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ మొదలయ్యాక జాతినుద్దేశించి ఆయన మాట్లాడటం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా భారత్ వైఖరిని స్పష్టంగా చాటిచెప్పారు. దాయాది దేశం మన పాఠశాలలు, సాధారణ ప్రజల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటే.. వారి ముఖ్యమైన మౌలికవసతులు, ఉగ్రవాద స్థావరాలను విధ్వంసం చేసి మన సత్తాను చాటగలిగామని ప్రకటించారు. 21వ శతాబ్దపు సరికొత్త యుద్ధంలో భారత్ తన స్వదేశీ ఆయుధ శక్తిని ప్రపంచానికి చూపిందన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబసభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికిపైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయానికైనా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు.

### సైనిక శౌర్య పరాక్రమాలకు సెల్యూట్

"అన్నింటికంటే ముందు మన సేనలు, నిఘా విభాగాలు, శాస్త్రవేత్తలకు ప్రతి భారతీయుడి తరఫున సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం సాధించడానికి మన వీర సైనికులు విశేష శౌర్య పరాక్రమాలు ప్రదర్శించారు. నేను వారి వీరత్వం, సాహసం, పరాక్రమాన్ని ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులు, ఆడబిడ్డలకు అంకితం చేస్తున్నా. పహల్గాంలో ఉగ్రవాదుల ప్రవర్తన ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సెలవుల్లో ఆనందంగా గడుపుతున్నవారిని మతం అడిగి మరీ పిల్లల ముందు పాశవికంగా చంపడం ఉగ్రవాద వికృత రూపానికి, క్రూరత్వానికి పరాకాష్ఠ. దేశ సామరస్యాన్ని దెబ్బతీయడానికి వారు ప్రయత్నించారు. ఇది నాకు వ్యక్తిగతంగా అత్యంత దుఃఖం కలిగించింది. ఈ దాడి తర్వాత దేశం మొత్తం ఒక్కటైంది. ఉగ్రవాదంపట్ల కఠినంగా వ్యవహరించాలని నినదించింది. ఉగ్రవాదాన్ని మట్టిలో కలిపేందుకు ఆ తర్వాతే మేం భారత సేనలకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చాం. మన సోదరీమణులు, బిడ్డల నుదుటి సిందూరం తుడిచేయడానికి ప్రయత్నించిన ప్రతి ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థలకు దాని పర్యవసానం ఏమిటో తెలిసి వచ్చింది.

### కోట్ల మంది మనోభావనల ప్రతిబింబం

ఆపరేషన్ సిందూర్ కేవలం పేరుకాదు. కోట్ల మంది ప్రజల మనోభావనల ప్రతిబింబం. న్యాయం కోసం అఖండ ప్రతిజ్ఞ. భారతీయ సేన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలపై అత్యంత కచ్చితత్వంతో దాడిచేసింది. భారత్ ఇంతపెద్ద నిర్ణయం తీసుకుంటుందని ఉగ్రవాదులు కలలో కూడా ఊహించలేదు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారతీయ క్షిపణులు, డ్రోన్లు విరుచుకుపడ్డాయి. ఉగ్రవాద సౌధాలతోపాటు వారి నైతిక స్థైర్యాన్ని కూల్చేశాయి. బహావల్‌పుర్, మురీద్కేలు ప్రపంచ ఉగ్రవాద విశ్వవిద్యాలయాలుగా మారాయి. ప్రపంచంలో ఎక్కడ ఏ పెద్ద ఉగ్రవాద దాడి జరిగినా అందులో వీటిపాత్ర ఉంటోంది. 9/11 సహా దేశంలో దశాబ్దాల తరబడి జరుగుతూ వచ్చిన పెద్దపెద్ద ఉగ్రవాద

- మిగతా 2వ పేజీలో

## పాక్‌తో సరిహద్దు ఉన్న నగరాలకు పలు విమానాలు రద్దు



కాల్పుల విరమణ ఒప్పందం జరిగినప్పటికీ పాకిస్థాన్ ఇంకా దాడులకు యత్నిస్తున్నట్లే కన్పిస్తోంది. జమ్మూకశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లో సోమవారం డ్రోన్లు కనిపించినట్లు కథనాలు వచ్చాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల ప్రజలు మరోసారి భయాందోళనకు గురవుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న నగరాలకు పలు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఎయిర్ఇండియా, ఇండిగో ప్రకటించాయి.

"తాజా పరిణామాలు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్ నగరాలకు మంగళవారం (మే 13) విమాన రాకపోకలు నిలిపివేస్తున్నాం. పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు ప్రకటిస్తాం" అని ఎయిర్ ఇండియా తమ ప్రకటనలో వెల్లడించింది.



## యుద్ధమంటే బాలీవుడ్ సినిమా కాదు

### జనరల్ నరవణె

పుణె: యుద్ధమంటే కల్పన కాదు.. కాల్పనిక జగతిలో తేలియాడే బాలీవుడ్ సినిమా అంతకన్నా కాదు అని ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణె పేర్కొన్నారు. ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. అయితే.. దౌత్యానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం పుణెలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భారత్ పాకిస్థాన్‌ల సైనిక చర్య నిలిపివేతను తప్పుపడుతున్న వర్గాలను విమర్శించారు. "నాకు ఆదేశాలందితే తక్షణం యుద్ధరంగంలోకి దూకుతాను. అయితే దౌత్యమే నా మొదటి ఎంపిక" అని ఆయన తెలిపారు. "ఇది సైనిక చర్య నిలిపివేత మాత్రమే.. కాల్పుల విరమణ కాదు" అని ఆయన పేర్కొన్నారు.



## బుద్ధవనంలో ముద్దుగుమ్మలు

### మిస్ వరల్డ్ 2025 పోటీల్లో భాగంగా రాష్ట్రంలో తొలి పర్యటన

ఆసియాలోనే అతిపెద్ద మహాస్తూపం.. ఘనమైన చారిత్రక నేపథ్యం ఉన్న బుద్ధవనాన్ని సందర్శించి సుందరీమణులు ఆధ్యాత్మిక అనుభూతి పొందారు. సాయం సంధ్యవేళ, విద్యుద్దీపాలతో అలంకరించిన ప్రాంగణంలో సందడి చేశారు. గౌతముడి మహాపాదుకలకు పుష్పాంజలి ఘటించి, మహాస్తూపంలో ధ్యానం చేశారు. జాతకవనంలో బుద్ధుడి జీవనక్రమాన్ని తెలిపే శిల్పాలను చూసి అచ్చెరువొందారు.

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి-2025 పోటీల్లో పాల్గొంటున్న ప్రపంచ దేశాల భామలు బుద్ధపూర్ణిమను పురస్కరించుకుని నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనం ప్రాజెక్టును సోమవారం సాయంత్రం సందర్శించారు. 110కి పైగా దేశాల సుందరీమణులు పాల్గొంటున్న ఈ పోటీలు శనివారం ప్రారంభమైన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి పర్యటన ఇది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక సంపదను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆసియా, ఓషియానా దేశాలకు 22 మంది భామలు పాల్గొన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ, నల్గొండ జిల్లా యంత్రాంగం జానపద, గిరిజన నృత్య కళాకారులతో వారికి సాదరంగా స్వాగతం పలికింది.

### పర్యటన సాగిందిలా..

హైదరాబాద్ నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన పోటీదారులు మధ్యాహ్నం 3 గంటలకు నల్గొండ జిల్లా చింతపల్లి సమీప అతిథిగృహానికి చేరుకొని కాసేపు ఆగారు. అక్కడి నుంచి నాగార్జున సాగర్‌లోని విజయవిహార్ అతిథిగృహానికి చేరుకున్నారు. నాగార్జునసాగర్ చెంత ఫొటోషూట్ ముగించుకుని సాయంత్రం 6గంటలకు బుద్ధవనానికి వచ్చారు. అనంతరం మహాస్తూపం వద్ద కూడా ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా హాలో వరల్డ్ నమస్తే..

- మిగతా 2వ పేజీలో



## బలం... బలగం... రంగనాథే...

హైదరాబాద్, మే 12, (వాయిస్ టుడే): హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి బలం, బలగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చి పెట్టారు. హైడ్రాకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించిన రేవంత్ రెడ్డి దానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందితో పాటు అన్ని రకాల వాహనాలను సమకూర్చారు. దీన్ని బట్టి హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత ప్రయారిటీ ఇస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. హైడ్రా కూల్చివేస్తుందని గగ్గోలు పెడుతున్న వారంతా ఆక్రమించుకున్న వారే. నాలాలు, చెరువులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో హైదరాబాద్ నగరానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు శ్రీకారం చుట్టారు. ఇందులో ధనికులు, పేదలు అన్నది తేడా లేకుండా హైడ్రాకూల్చివేతలను ప్రారంభించింది. ప్రారంభంలో హైడ్రా మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఎన్నో విమర్శలు వచ్చాయి. విపక్షాలు మాత్రమే కాదు. స్వపక్షం నుంచి కూడా హైడ్రా ఏర్పాటు తో పాలకవర్గం ఘాటైన విమర్శలు ఎదుర్కొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే హైడ్రాను వ్యతిరేకించారు. ఇక ఎటూ ప్రతిపక్షాలు కూడా సహజంగా హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే ఏర్పాటు చేసిందంటూ విమర్శలకు దిగింది. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా దానికి అనుకూలమైన నిర్ణయాలు

- మిగతా 2వ పేజీలో

## త్వరలో భారత్ ఫ్యూచర్ సిటీని ఆవిష్కరిస్తాం

- ఐటీ సంస్థల కొత్త క్యాంపస్‌లన్నీ హైదరాబాద్‌లోనే
- రాష్ట్రానికి 16 నెలల్లో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు
- సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో



హైదరాబాద్: "ఐటీ హబ్‌గా ఉన్న తెలంగాణను ప్రపంచ ఐటీ సంస్థల చిరునామాగా మార్చాం. దాంతో మైక్రోసాఫ్ట్, విప్రో, అమెజాన్ వంటి మేటి ఐటీ సంస్థల కొత్త క్యాంపస్‌లు, జీసీసీలు హైదరాబాద్‌కు తరలివస్తున్నాయి. కృత్రిమమేధ నగరం, స్కిల్స్ యూనివర్సిటీలతో కూడిన భారత్ ఫ్యూచర్ సిటీని త్వరలో ఆవిష్కరించనున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన 16 నెలల్లో రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ కొత్త కార్యాలయాన్ని సోమవారం



## పాక్ పై కాల్పులు ఎందుకు ఆపారో మోదీ చెప్పాలి

హుస్నాబాద్: హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాద దాడి తరువాత సైన్యం తిరిగి దాడి చేస్తుంటే ఒక ట్వీట్ ద్వారా ఎలాంటి చర్చలు లేకుండా ఎందుకు ఆపారో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలనిఅన్నారు. పహల్గామ్ సంఘటన తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం కి సంఘీభావం చెప్తూ కఠినచర్యలు ఉండాలని కక్ష సాధింపుగా వివక్ష పూరితంగా ఆ ఘటన దేశాన్ని కదిలించివేసింది. ముక్తకంఠం తో దేశ ప్రజలు ఆ దాడిని ఖండించింది. సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మీద దేశమంతా మన త్రివిధ దళాలను హర్షిస్తూ అభినందనలు తెలిపారు. మన సైన్యం చేసిన పోరాటం మనకి జరిగిన అవమానం ప్రతీకార చర్య ఎటువంటి రూపం దాల్చక ముందే ఒక ట్వీట్‌తో

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 13 మే 2025

# బలం... బలగం... రంగనాథే...

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటున్నారు. ఇటీవల హైడ్రా పోలీస్ స్టేషన్ ను స్వయంగా ప్రారంభించి తనపై వచ్చే విమర్శలకు ఆయన చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. హైడ్రాకు తాను అండగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ గట్టిగా సిగ్నల్స్ పంపగలిగారు. హైదరాబాద్ మరో బెంగళూరు, చెన్నై, ముంబయి నగరాలతో పోటీ పడకుండా ఉండాలంటే.. మనం కొన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నిజమే బెంగళూరు, చెన్నై, ముంబయి వంటి నగరాలు చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఇకవేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. అలాగే హైదరాబాద్ లో 960 చెరువులు ఉండగా, ఇందులో 461 చెరువుల్లో ఆక్రమణలు చోటు చేసుకోవడంతో ముందు వాటిని తొలగించే ప్రయత్నం హైడ్రా చేస్తుంది. మరొక వైపు ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి సర్కార్ పరం చేయగలిగింది. దీనివల్ల ప్రభుత్వానికి లాభం చేకూర్చడమే కాకుండా హైదరాబాద్ నగర భవిష్యత్ కు కూడా హైడ్రా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక హైడ్రా జూలు విదిలిస్తుందని, వరసగా ఆక్రమణలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

# కాళేశ్వరంకు ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

లింగాకరంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# త్వరలో భారత్ ఫ్యూచర్ సిటీని ఆవిష్కరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. "యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తూ... ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు ఇప్పించాం. తాజాగా రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు ఇప్పిస్తున్నాం. రాష్ట్రంలోని 66 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు వివిధ పథకాలను అమలు చేస్తున్నాం.

### గ్లోబల్ వాల్యూ సెంటర్‌గా హైదరాబాద్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... "తెలంగాణలో నైపుణ్యాల విశ్వవిద్యాలయంతోపాటు డిజిటల్, కృత్రిమమేధ యూనివర్సిటీలను ప్రారంభించనున్నాం. భావి నగరంలో మరో రెండు నెలల్లోనే కృత్రిమమేధ వర్సిటీ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఐటీ సంస్థలు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తెరవెనుక చాలా శ్రమిస్తోంది. భవిష్యత్తులో హైదరాబాద్‌ను 'గ్లోబల్ వాల్యూ సెంటర్'గా రూపొందిస్తాం" అని తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను మున్ముందు మరింత విస్తరిస్తామని ఆ సంస్థ సీఈవో సమీర్‌ధీర్ వెల్లడించారు. తమ కంపెనీలో ప్రస్తుతం 2,700 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లున్నారని వచ్చే ఐదేళ్లలో 5,000 మందికి ఉద్యోగాలివ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, క్వాంటమ్ సిస్టమ్స్ సీఈవో శ్రీని వీరవెల్లి, మాదాపూర్ డీసీపీ వినీత్, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైనిక శౌర్య పరాక్రమాలకు సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)



దాడులన్నీ వీటితో ముడిపడి ఉన్నాయి. ఉగ్రవాదులు మన సోదరీమణుల సిందూరం తుడిచేస్తూ వచ్చారు. అందుకే ఆ ఉగ్రవాద ప్రధాన కార్యాలయాన్ని సైన్యం ధ్వంసం చేసింది. గత మూడు దశాబ్దాలుగా ఈ ఉగ్రవాదులు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతూ భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతూ వచ్చారు. ఒక్క దెబ్బతో వీరిని సైన్యం తుడిచిపెట్టింది.

### బిత్తరబోయిన పాక్

భారత్ కార్యాచరణను చూసి పాకిస్థాన్ పూర్తి నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయింది. ఒక రకంగా బిత్తరపోయింది. ఈ తత్తరపాటులో మరో దుస్సాహసానికి పాల్పడింది. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు పలకడానికి బదులుగా భారత్‌పైనే దాడిచేయడం మొదలుపెట్టింది. మన పాఠశాలలు, కళాశాలలు, గురుద్వారాలు, ఆలయాలు, సామాన్య ప్రజల ఇళ్లను, మన సైనిక స్థావరాలనూ లక్ష్యంగా చేసుకుంది. కానీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు ఎలా గడ్డిపోచల్లా గాల్లో కలిసిపోయాయో ప్రపంచం చూసింది. పాకిస్థాన్ చాలా గర్వంగా భావించే వైమానిక స్థావరాలను మన సైన్యం పూర్తిగా దెబ్బతీసింది. ఆ నష్టాన్ని ఊహించడం కష్టం. అందుకే బయటపడే మార్గం కోసం పాకిస్థాన్ వెదికింది. ప్రపంచం మొత్తం తిరిగి అందర్నీ ప్రాధేయపడింది. ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం పాకిస్థాన్ సైన్యం మన డీజీఎంవోని సంప్రదించింది. ఆలోపే మనం పాకిస్థాన్‌లోని మొత్తం మౌలిక వసతులను పూర్తిగా ధ్వంసం చేశాం. ఉగ్రవాద స్థావరాలను శిథిలాలుగా మార్చేశాం. అందుకే తమవైపు నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు, సైనిక దుస్సాహసాలు ఉండవని పాకిస్థాన్ చెప్పింది. భారత్ కూడా వాటిని పరిగణనలోకి తీసుకుని ఆలోచించింది.

యుద్ధ మైదానంలో మనం ప్రతిసారీ పాకిస్థాన్‌ను మట్టి కరిపించాం. ఆపరేషన్ సిందూర్ రూపంలో ఎడారులు, పర్వతాల్లోనూ మన సామర్థ్యాలను ప్రదర్శించాం. ఈ ఆపరేషన్ ద్వారా 'భారత్‌లో తయారీ' ఆయుధాల ప్రామాణికత నిరూపితమైంది. ఈ యుగం యుద్ధానిది కాదు... ఉగ్రవాదులదీ కాదు. దేశ ప్రజలారా! ఈరోజు బుద్ధ పూర్ణిమ. బుద్ధ భగవానుడు మనకు శాంతిమార్గం చూపారు. శాంతి మార్గం కూడా అత్యంత శక్తితోనే ఉంటుంది. వికసిత్ భారత్ కలలను సాకారం చేసుకోవాలంటే భారత్ శక్తిశాలి కావడం చాలా అవసరం. అవసరమైనప్పుడు ఈ శక్తిని ఉపయోగించడం కూడా అత్యవసరం. గత కొన్ని రోజుల్లో భారత్ ఇదే చేసింది" అని మోదీ పేర్కొన్నారు. 'భారత్ మాతాకీ జై' అని మూడుసార్లు నినదించి 22 నిమిషాల ప్రసంగాన్ని ముగించారు.

### ఆ దేశం వేసే ప్రతి అడుగునూ పరిశీలిస్తాం

మనం ఇప్పుడు పాకిస్థాన్ ఉగ్రవాద, సైనిక స్థావరాలపై దాడులను నిలిపేశాం. రాబోయే రోజుల్లో ఆ దేశం ప్రతి అడుగునూ, ప్రతి ఆలోచననూ పరిశీలిస్తాం. దళాలన్నీ నిరంతరం అప్రమత్తంగా ఉన్నాయి. మెరుపుదాడులు, గగనతల దాడుల తర్వాత ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారత్ విధానం ఇదే. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఆపరేషన్ సిందూర్ సరికొత్త ప్రమాణాన్ని నిర్దేశించింది. భారత్‌పై ఉగ్రవాదానికి పాల్పడితే మూతి పగులగొట్టేలా గట్టి సమాధానం ఇస్తాం. మన సొంత మార్గంలో, స్వీయ నిబంధనల ప్రకారం స్పందిస్తాం. ఉగ్రవాద మూలాలు బయటపడే ప్రతిచోటా కఠిన చర్యలు తీసుకుంటాం. అణుబాంబు బెదిరింపుల్ని భారత్ సహించదు. ఈ ముసుగులో విజృంభిస్తున్న ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన, నిర్ణయాత్మకమైన దాడి చేస్తుంది. ఉగ్రవాద తండాలను, వాటిని ప్రోత్సహించే ప్రభుత్వాన్ని భారత్ విడివిడిగా చూడదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచం మొత్తం పాకిస్థాన్ వాస్తవ ముఖచిత్రాన్ని చూసింది. హతమైన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆ దేశం ఉన్నతాధికారులు పాల్గొనడం.. ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదానికి ప్రబల సాక్ష్యం. భారత్ తన ప్రజలను కాపాడుకోవడానికి నిరంతరం భారీ నిర్ణయాలు తీసుకుంటుంది.



# బుద్ధవనంలో ముద్దుగుమ్మలు

(మొదటి పేజీ తరువాయి) తెలంగాణ జరూర్ ఆనా అంటూ నినాదం ఇచ్చారు. స్తూపంలోకి వెళ్లి బౌద్ధ భిక్షువులతో కలిసి ధ్యానం చేశారు. సాయంత్రం 7గంటల నుంచి జాతకవనంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తూ... స్థానిక కళాకారులతో కలిసి కాసేపు నృత్యం చేశారు. ఎల్ఈడీ తెరపై తెలంగాణలో బౌద్ధం గురించి వీడియో ప్రదర్శన వీక్షించారు. ఈ ప్రాంత ప్రాముఖ్యతను ప్రాజెక్ట్ కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి అతిథులకు వివరించారు. ఇక్కడే ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు అనంతరం సుందరీమణులు చింతపల్లి మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఎమ్మెల్యేలు జయవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు చార్మినార్ నుంచి లాడ్‌బజార్ వరకు హెరిటేజ్ వాక్ చేయనున్నారు. 6 నుంచి 9 గంటల వరకు చౌమొహల్లా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారు.

# పాక్ పై కాల్పులు ఎందుకు ఆపారో మోదీ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

విరమణ చేశారు. యుద్ధాన్ని ఒక ట్వీట్ తో విరమించి దేశ సౌత్రబౌమత్రానికి ప్రశ్నార్థకంగా చేశారు. ఇప్పుడు దేశమంతా ఇందిరా గాంధీ గారిని జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఇందిరా గాంధీ ఆనాడు మా దేశ సమస్య పరిష్కారం చేసుకోగలం..బయటి దేశాలు ఇందులో భాగస్వామ్యం అవసరం లేదని ఆమె తెలిపారు రాజకీయ నాయకుడిగా కాకుండా భారతీయుడిగా మాట్లాడుతున్న ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. దేశ ప్రజల ఆవేదన చెప్తున్న . మనం ఊచకోత కు గురై దాయాది దేశాన్ని కట్టడి చేసే లోపల మాటలకే పరిమితమై చర్యలు ఒక ట్వీట్ తో ఆగిపోయాయని ఆవేదన ప్రజల్లో కన్పిస్తుంది. ఆనాడు సైనికులను చంపితే అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ని మౌనంగా ఎందుకు ఉన్నారు అసమర్థుడవా నాది మోదీ నాది 56 ఇంచుల ఛాతి అని చెప్పిన ప్రధాని ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పక్షాన దేశ సరిహద్దుల్లోఉన్న సైన్యానికి మద్దతుగా ర్యాలీలు చేపట్టాం. భారత ఆర్మీకి మా శాసన సభ్యుల నెల జీతం ఇచ్చింది మా ప్రభుత్వం. జాతీయ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారు మల్లికార్జున ఖర్గే %ష్ట్ర% భారత ప్రభుత్వం తీసుకునే కి చర్యలకు మేము మద్దతు ఇచ్చామని తెలిపారు. దేశాన్ని అవమాన పరిచే విధంగా ఒక ట్వీట్ తో ఆగిపోయింది.. దేశ ప్రజలను కలిచివేసింది డామేజ్ కంట్రోల్ చేసుకోవడానికి నిన్న త్రివిధ దళాలు తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేము ఎక్కడెక్కడ అటక్ చేసామో చెప్పే ప్రయత్నం చేశారు. సరిహద్దును కాపాడుకోవడంలో ఎలాంటి రాజకీయాలు లేవు. సరిహద్దు భద్రతా పై భారతదేశమంతా ముక్తకంఠం తో ఐక్యంగా ఉంటుంది. దేశ సౌరబౌమత్వం పై రాజకీయాలు లేవు. గతంలో మోడీ అనేక రకాలుగా మన్మోహన్ సింగ్ ను అవమాన పరిచారు. పహల్గామ్ సంఘటన తర్వాత దేశ భద్రత కోసం తీసుకున్న చర్యలు పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నట్టు మనకి జరిగిన నష్టం పార్లమెంట్ వేదికగా చర్చ జరగాలని రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే అడుగుతున్నారు. . ప్రధాన మంత్రి అంత దమ్మున్న వ్యక్తి అయితే పార్లమెంట్ లో చర్చకు పిలవండి. ట్రంప్ ట్వీట్ కి ఎందుకు ఆపాల్సి తెలుసా వచ్చింది దేశ ప్రజలకు చెప్పాలి. పహల్గామ్ లో చనిపోయిన వారి తల్లుల ఆత్మక్షోభిస్తుంది. కాల్పుల విరమణ ప్రకటన చేసిన నాలుగు గంటల్లోనే ..కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే మీరు ఏం చేశారని అడిగారు.

భారతీయుడు గా నిన్న జరిగిన సంఘటన చూస్తుంటే బాధ అనిపిస్తుంది.. పహల్గామ్ దాడి ఎంఐఎం కూడా ముక్తకంఠం తో ఈ దాడి పాకిస్తాన్ చేసిందని చెప్పారు.. దేశమంతా ఐక్యంగా ఉంది. రాజకీయ నాయకుడిగా కాదు ఒక భారత పౌరుడిగా ఆవేదన చెందుతున్న రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలు మళ్ళీ అడుగుతున్నా. పహల్గామ్ దాడి పాకిస్తాన్ చేసిందని ఒప్పుకున్న తరువాత కూడా మీరు ఏం చేశారు. మనకి జరిగిన నష్టం వాళ్ళకి జరిగిన నష్టాన్ని దేశ ప్రజలకు చెప్పాలి. లోక సభ రాజ్యసభ లో చెప్పాలి..అప్పుడే విశ్వాసం ఉంటుంది. మన అంతర్గతంగా దాయాది దేశం మనపై దాడి చేస్తే ఎలాంటి చర్చ లేకుండా వాళ్ళు యుద్ధ విరమణ ప్రకటిస్తే మన సైనికులు ఎంత ఇబ్బంది పడ్డారో తెలుసా. ఎలాంటి చర్చ లేకుండా ట్వీట్ ద్వారా యుద్ధ విరమణ ప్రకటిస్తే దేశ సైనికులు ఇబ్బందులు పడ్డారో దేశం మొత్తం ఆవేదన చెందుతుంది. ఇంత మంది చనిపోయిన ఎందుకు మౌనంగా ఉన్నారని దేశమంతా ప్రశ్నిస్తుంది. దేశ ప్రజలందరికీ మోడీ సమాధానం చెప్పాలి..ఒక భారతీయుడిగా దేశ ప్రధానిని అడుగుతున్ననని అన్నారు. ..

# పుష్కరాల్లో సామాన్యులకు సౌకర్యాలు అక్కర్లేదా...

- సరస్వతీ పుష్కరాలను నీర్వీర్యం చేస్తున్న మంథని ఎమ్మెల్యే
- ఉద్యమం సమయంలో పుష్కరాలను ఘనంగా జరుపుకున్నం
- ఒక్క వివిపీలకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పిస్తే ఎట్లా
- పుష్కరాల పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి: పన్నెండ్లకోసారి వచ్చే సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానాలకు వచ్చే సామాన్యులకు కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గు చేటు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆసహనం వ్యక్తం చేశారు. ఈ నెల 15 నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరినదిలో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన పుష్కర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానుండగా ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇద్దరూ కలిసి సరస్వతీ పుష్కరాలను నిర్వీర్యం చేసిండ్లని ఆయన ఆరోపించారు. గోదావరినది ఒడ్డున సరస్వతీ అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కర పనులు ఎలా చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండగా ఆయన సతీమణి ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గా ఉందని, వీరిద్దరు సరస్వతీ పుష్కరాలను ఘనంగా నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఉన్నా ఆ విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సరస్వతీ పుష్కరాలు గతంలో రాజమండ్రిలోమాత్రమే జరిగేవని, తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ డిమాండ్ మేరకు గోదావరినదిలో పుష్కరాలు జరుపుకునే అవకావం వచ్చిందని, 2013లో సరస్వతీ పుష్కరాలను ఘనంగా జరుపుకున్నామని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుపుకునే సరస్వతీ పుష్కరాలపై మంథని ఎమ్మెల్యే పట్టింపులేమి దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. పుష్కరాల నిర్వహణపై ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గత ఏడాది సెప్టెంబర్‌లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించగా మంథని ఎమ్మెల్యే ఈ ఏడాది జనవరిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారని, పలుమార్లు రివ్యూ మీటింగ్‌లు నిర్వహించినా పనులు పూర్తికాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పుష్కరాలకు లక్షలాది మంది తరలివచ్చే సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. స్నానాలు చేసేందుకు వసతులు లేవని, టాయిలెట్లు, అపరకర్మ మండపం పూర్తి చేయలేదన్నారు. కేవలం వీఐపీలకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని, ఈ పుష్కరాలకు సామాన్యులకు అనుమతిస్తరా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. సాక్ష్యాత్తు సరస్వతీ అమ్మవారు ఆవిర్భవించిన చోటునే పుష్కరాలు ప్రారంభం అవుతాయని చెప్తున్నారని, అక్కడ మాత్రం వీఐపీలకు సకల సౌకర్యాలు కల్పించారని ఆయన ఎద్దేవా చేశారు. వీఐపీలకు అంగరంగ వైభవంగా గుడారాలు ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి వస్తుండ్లని హెలీప్యాడ్‌ను పూర్తి చేశారని, వసతులు కల్పించారని ఆయన వివరించారు. పుష్కర పనులను ఎలాంటి నైపుణ్యం లేనివాళ్లకు అప్పగించారని, అధికారులు క్వాలిటీ చేయడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మంథని ఎమ్మెల్యే ఆయన సతీమణి పుష్కరాలను పవిత్రంగా నిర్వహించాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనులు, ఏర్పాట్లను చూస్తే ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే ఉన్నాడని, ప్రజల ఆకాంక్ష, మనోభావాలను గౌరవించడం లేదన్నారు. పలుమార్లు రివ్యూ మీటింగ్‌లు కమీషన్‌ల కోసమే పెట్టారని, ఈ క్రమంలోనే నాణ్యత లేని పనులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. సరస్వతీ పుష్కరాల్లో జరుగిన పనులపై క్వాలిటీ పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర విచారణ జరిపించడంతో పాటు పనులకు సంబంధించిన నిధులు, పనులు, టెండర్ల జారీ ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుష్కరాల్లో సామాన్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో తాము బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# గోపన్ పల్లి తండాలో ఐటి పార్క్ ఏర్పాటు చేయొద్దు

### ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జాతీయ అధ్యక్షుడు ఎస్. రాజు నాయక్



బషీర్ బాగ్ : మే 12 ( వాయిస్ టుడే ) : గోపన్ పల్లి తండాలో ఐటీ పార్క్ ఏర్పాటు చెయ్యొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జాతీయ అధ్యక్షుడు ఎస్. రాజు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీంద్ర నాయక్ , గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మ నాయక్ ,ఓయూ జేఏసీ నేత రవి రాథోడ్ , హైకోర్టు అడ్వొకేట్ శ్రీనివాస్ రావు తో కలిసి ఆయన మాట్లాడుతూ... శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లి తండా పరిసరాల్లో 440 ఎకరాల్లో ప్రభుత్వం ఐటీ పార్కు ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించడంతో... గోపన్ పల్లి తండా లాంబడీ , గిరిజనులలో ఆందోళన , భయం నెలకొందని తెలిపారు. దాదాపు 400 సంవత్సరాల నుండి తమ పూర్వీకులు ఇక్కడి కొండ కొనల్లో నివసిస్తూ, పశు పోషణ , వ్యవసాయం చేస్తుకుంటూ.. జీవనం కొనసాగించి, తమకు వారసత్వంగా ఈ భూములు ఇచ్చారని వివరించారు. ఇప్పటి తండా వాసులు ఆ భూముల్లో వరి , కూరగాయలు , ఆహార పంటలు పండించుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ భూములకు ప్రభుత్వం పట్టా పాసు బుక్కులు కూడా జారీ చేసిందని పేర్కొన్నారు. ఒకనాడు ఎలాంటి విలువ లేని భూములు, నేడు హైదరాబాద్ నగరం విస్తరించడంతో ఆ భూములకు రెక్కలొచ్చి ఎకరం కోట్లు పాలకడంతో పలు కార్పొరేట్ కంపెనీల దృష్టి ఈ భూములపై పడిందని ఆరోపించారు. ఐటీ పార్కు కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను సర్వే చేసి భూములు సేకరించి పనులు ప్రారంభించాలని, ప్రభుత్వం ఆదేశించడం పట్ల తండా వాసులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. నిరుపేదల లంబాడా ప్రజల భూముల జోలికి రావొద్దని వేడుకున్నారు. మొండిగా ముందుకు వెళ్తే , రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన సంఘాలతో పాటు రాజకీయ పార్టీల సహకారంతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కిషన్ రైతు, గోడి నాయక్, హనుమంతు, పాండు, రాంచందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఖైదీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### చర్లపల్లి జైల్లో ఖైదీల పాటలు పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఖైదీల సత్ప్రవర్తనకు జైళ్ల అధికారులు అంకితభావంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఖైదీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్లలోని ఖైదీల పాటల పోటీలు చర్లపల్లి సెంట్రల్ జైల్లో జరిగాయి. పాటల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,రాష్ట్ర జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రా,ఐజీలు వై. రాజేష్,మురళి బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి జైల్ సూపర్ డెంట్ నవాబు శివకుమార్ గౌడ్,వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, మాజీ సుపరిండెంట్లు డి రామచంద్రం, మాజీ డిఐజి ఎమ్మార్ భాస్కర్, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి,సీతారాం రెడ్డి,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నరసింహుడి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : శ్రీ యాదగిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి జయంతి ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఉన్న యాగాశాల నుండి స్వామి వారి సేవలో పాల్గొన్నారు అనంతరం ఆలయంలో స్వామి వారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ తర్వాత స్వామివారి కలశ అభిషేకంలో పాల్గొన్నారు.ఆ తర్వాత ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వాదం చేయగా ఆలయ అధికారులు ప్రసాదం అందజేసారు.

## వడివడిగా సాగుతున్న న్యూ శాంతినగర్ కమిటీ హాల్

### పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లోని న్యూ శాంతినగర్ బస్తీలో రూ.55 లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి సోమవారం స్లాబ్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మౌనిక,న్యూ శాంతినగర్ కాలనీ అధ్యక్షులు గంట చెంద్రా రెడ్డి,లఖన్,లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సైదులు, చారీ, వెంకటేష్ గుప్తా,కుమార స్వామి, అమర్,సల్ల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, పరుశురాం, మచ్చ గిరి, ధన లక్ష్మి,భవానీ, రాణి, మమతా,విజయ్ కుమార్,సురేష్, ప్రశాంత్, కుశంగళ సత్తి, అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ, అల్వాలా భాస్కర్, ప్రశాంత్, చంద్రశేఖర్ రెడ్డి, జిత్తు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.ం



## యాదాద్రి కొండపైన మిర్యాల లక్ష్మీ భజన బృందం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతి సందర్భంగా చరిత్ర కలిగిన మహా దివ్య పుణ్యక్షేత్రం శ్రీ మహా విష్ణువు దుష్ట శిక్షణ శిక్షరక్షణకై దశావతారాలు అవతరించినాడు విశేషమైన అద్భుతమైన అతి శక్తివంతమైన అఖిలాండమంతా నిండి ఉన్న దశావతారాలలో నాలుగో అవతారము ప్రహ్లాదుని రక్షించుటకై, నర , మృగ, రూపముతో భయంకరంగా ఉగ్రరూపంతో స్తంభమందు ఉద్భవించిన నరసింహ స్వామి జయంతి పర్వదినముగా స్వామి వారి వేడుకలు రంగ రంగ వైభవంగా ప్రతి నరసింహ క్షేత్రములలో జరుపుతారు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి జయంతి మరియు స్వామివారి జన్మదిన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని సంస్కృతి కార్యక్రమములో భాగంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి మహిళా భజన మండలి మిరియాల లక్ష్మి బృందం వారిచే భజన కార్యక్రమంలో పాల్గొన్నారు స్వామివారి అమ్మవారి నామ సంకీర్తనలతో భక్తిశ్రద్ధలతో భక్తులను ఆకట్టుకున్న భజన మండలి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి మహిళా భజన మండలి మిరియాల లక్ష్మీ బృందం జై శ్రీమన్నారాయణ మిరియాల లక్ష్మి. మహేశ్వరం సత్తెమ్మ. బుక్కల హేమలత. వంజరపు వీర కుమారి వంజరపు. రమేష్ బింగి మహేశ్వరి. కళ్ళము కిష్టమ్మ. మహేశ్వరం పల్లవి. ఎడ్ల నీరజ సాంబారపు మాధవి. తదితరులు భక్తితో భజనలో పాల్గొన్నారు.

## 2025 మే 20 నాడు దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి: బిఆల్ ట్రేడ్ యూనియన్స్




కుత్బుల్లాపూర్ మే 12(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మరియు అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియా లలో 20 మే 2025 కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బాచుపల్లి ఏరియాలోని సిఐటియు, ఎఐటియుసి, ఐ ఎన్ టి యుసి యూనియన్ల సమావేశం ప్రగతి నగర్ లోని సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ , ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ యేసు రత్నం , ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి విజయ్ చంద్ర , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు పి పెంటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని కోరారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాలు తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు కేంద్ర ప్రభుత్వం హాని తలపెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వారి దోపిడీని తీవ్రతరం చేసే దానికోసం పనిచేస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మికుల ముందున్న తక్షణ కర్తవ్యం గా భావించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని,ఈ సమ్మె పోరాటంలో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేదానికి కృషి చేయాలన్నారు. తదనంతరం 20 25 మే 20 జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముఖ లింగం, ఏఐటీయూసీ నాయకులు తిరుమల రావు తదితర స్థానిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.




## అమర జవాన్లకు నివాళులు అర్పించిన ఇస్నాపూర్ దివ్యాంగులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రామాలయం వద్ద కందర క్షీణిత వ్యాధి బాధితుల సంఘం ఆధ్వర్యంలో భారత దేశం కోసం పోరాడుతున్న అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. తర్వాత శత్రు దేశమైన పాకిస్థాన్ కీ శ్రీరాముడు సత్ బుద్ధి ప్రసాదించాలని దివ్యాంగ కుటుంబలు రామాలయం చుట్టూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ (టి యం డి ఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి.రవికుమార్ మాట్లాడుతూ వీర జవాన్లను కన్న తల్లి తండ్రులకు పాదాభివందనాలు.మీ బిడ్డలను దేశ సేవకు త్యాగం చేయడం వల్ల మాలాంటి వాళ్ళతో పాటు దేశ ప్రజలు క్షేమంగా ఉంటున్నారు.ఇలాంటి ఉద్రిక్తత గల సమయం లో సైనికులకు మనోత్సైర్యం నింపాల్సిన భాధ్యత ప్రతి భారతీయుడు పై ఉన్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో యువ చైతన్యం ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కంచిగారి.మహేష్ కుమార్, మణిరత్నం, సలహాదారులు. బాపూ వెంకన్న, వెంకోబా, కంచిగారి శ్రీనివాస్, యువ చైతన్య కార్యవర్గ సభ్యులు జ్యోతి, సాయి, శేఖర్, సత్యనారాయణ రెడ్డి,దివ్యాంగ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




## అభివృద్ధి పనుల్లో అలసత్వం ప్రదర్శించవద్దు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

పటాన్చెరు : బల్దియా పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి పరిధిలోని రామచంద్రపురం, భారతి నగర్, పటాన్చెరు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు డివిజన్ల పరిధిలో శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న పనులపై అధికారులు రోజు వారి తనిఖీలు చేపట్టాలన్నారు. నిధులకు సంబంధించిన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి పనులు నిర్లక్ష్యం వహి స్తే ఇబ్బందులు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా సర్కిల్ 22 ఈఈ సురేష్, డిఈ లు నరేందర్, దేవదేందర్, ఏఈ లు శివ కుమార్, దివ్య తేజ లు పాల్గొన్నారు.



## ప్రమాదాలు జరగకుండా హౌసింగ్ బోర్డ్ కాలనీ స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు

### – పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల గతంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు పోయినందున గత వారంలో అనుకోకుండా అతివేగంతో ఒక చిన్నారి ప్రాణం బలి కావడం దురదృష్టకరం.ఇట్టి సందర్భంగా వార్డు ప్రజలందరీ విజ్ఞప్తి మేరకు ప్రమాదాల నివారణకై హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత భువనగిరి మున్సిపల్ కమిషనర్ దృష్టికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తీసుకువెళ్లగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ రామలింగం సోమవారంరోజు హౌసింగ్ బోర్డు కాలనీ లో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసిన వాటిని తాజా మాజీ కౌన్సిలర్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కాలనీ సీనియర్ సిటిజెన్లతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీలో ముఖ్యంగా చిన్న పిల్లల తల్లిదండ్రులు ఎండాకాలం దుష్ట పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో రోడ్లపైకి పిల్లలను వెళ్ళనివ్వకుండా సాయంత్రం వేళలో వార్డులోని ఉన్న పార్కులలో,ఓపెన్ జిమ్ గ్రౌండ్, చిల్డ్రన్ పార్కులో పిల్లలను ఆడించాలని వార్డు ప్రజలను కోరడం జరిగింది. అలాగే కాలనీలో అదనంగా 10 సీసీ కెమెరాల,సిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇట్టి పనులను చేయించాలని వార్డు ప్రజలు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ 10వ వార్డు అధ్యక్షులు అమానాతుల్ల సీనియర్ సిటిజెన్లు జిట్టా యాదిరెడ్డి భూపాల్ రెడ్డి, సైదుల్ రెడ్డి,మిత్తింటి నారాయణ దేవరంగుల కవిత,రిటైర్డ్ ఎస్సై చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ పిన్నింటి బలరాం రెడ్డి సర్వేశ్వరం ధరణికోట రామ్మోహన్ ఆరాల శేఖర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి ముదిగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 13 మే 2025



## కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దహనం

### బీజేపీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్

కూకట్ పల్లి, మే 12(వాయిస్ టుడే) : నగరంలోని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా శామీర్ పేట్ లో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.



## ప్రభుత్వ హాస్పిటల్‌లోని గర్భిణి స్త్రీలకు పండ్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 12 మే( వాయిస్ టుడే): రహేమత్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ లో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం రోజు రహ్మత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి . రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వారు ఆసుపత్రి ప్రాంగణంలో పర్యటించి అక్కడి సదుపాయాలు, సమస్యలను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చిన మహిళలతో ముచ్చటించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి సిబ్బంది అభ్యర్థించగా, దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవనీత్, సీనియర్ డాక్టర్ రమాదేవి, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వెంకటగిరి శ్రీ లక్ష్మినరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తుర్కపల్లి మండలం వేంకట పురం గ్రామంలో స్వయంభువుగా కొలువైన శ్రీ వెంకటగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత కళ్యాణ తంతులను వీక్షించారు..స్వామి వారి కళ్యాణం లో భాగంగా కన్యాదానం,జీలకర్రబెల్లం, మంగళ్య ధారణ తంతులను వీక్షించారు.అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వహకులు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.. వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్వామివారిని దర్శించి స్మరించి కన్నుల పండగ గా అర్చకులు ప్రత్యేక పూజలు అందించారు ఆశీర్వచనం ఆలయ నిర్వహకులు శాలువాతో కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.



## హలో కళాకారుడా.. చలో యాదగిరి గుట్ట

### నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి : దరువు అంజన్న

కుత్బుల్లాపూర్ మే 12(వాయిస్ టుడే): ఈనెల 17వ తారీఖున యాదగిరిగుట్టలో జరిగే నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్టంలోని అందరు నిరుద్యోగ కళాకారులు తరలిరావాలని నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత దరువు అంజన్న పిలుపునిచ్చారు, మేడ్చల్ జిల్లా గాజుల రామారం లొ కరపత్రాన్ని విడుదల చేశారు, ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు వస్తాయని ఆశతో తిండి తిప్పలు లేకుండా ఉద్యమాలు కొనసాగిస్తున్నారని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇగో అగో అని 10 సంవత్సరాలు గడిపిందని ఈ కాంగ్రెస్ పాలనలోనైన మాకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కళాకారులు మీసాల గణేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు





## అగ్నిమాపక భద్రతపై అవగాహన సదస్సు

సికింద్రాబాద్, మే 12 (వాయిస్ టుడే ప్రతినిధి): కొనసాగుతున్న వేసవి కాలం దృశ్య ఎక్కువగా అగ్ని ప్రమాదలకు ఆస్కారం ఉంటుందని, అగ్ని ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలు, భద్రత పై మహంకాళి పోలీసులు, ఫైర్ విభాగం అధికారులు సంయుక్తంగా సోమవారం ఆర్యవైశ్య అభ్యుదయ సమయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వ్యాపారస్తులకు, దుకాణాల యజమానులకు ఈ అవగాహనా సదస్సు ను ఏర్పాటుచేసి దుకాణాలలో సాధారణ ముందు జాగ్రత్త చర్యలను నిర్వహించడం, అమలు చేయడం యొక్క ప్రాముఖ్యతపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఏసిపి సైదయ్య, ఇన్స్పెక్టర్ కె పరుశురాం, రామ్ గోపాల్పేట్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఫైర్ ఆఫీసర్ శంకర్, టి. నర్సింగరావు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఫోరెన్సిక్ మెడిసిన్ దినోత్సవ వేడుకలు




సికింద్రాబాద్, మే 12 (వాయిస్ టుడే ప్రతినిధి): గాంధీ మెడికల్ కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగంలో సోమవారం ఘనంగా జాతీయ ఫోరెన్సిక్ మెడిసిన్ దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఇందిర, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి.హెచ్.ఎన్. రాజకుమారి, ప్రత్యేక అతిథులు గా ఫోరెన్సిక్ మెడిసిన్‌లో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లు డా. రవీందర్ రెడ్డి, డా. జీ దామోదర్, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగ హెచ్.ఓ.డి డాక్టర్ టి. కృపాల్ సింగ్ లు హాజరై మాట్లాడారు. వైద్య రంగంలో న్యాయ, చట్టంలో వైద్య పరిజ్ఞానాన్ని వినియోగించే ఏకైక విభాగం ఫోరెన్సిక్ మెడిసిన్ అని, మరణించిన వారి, వారి కుటుంబ సభ్యుల తరపున మాట్లాడే ఏకైక విభాగం ఫోరెన్సిక్ మెడిసిన్ అని అన్నారు. ఆర్.ఎం.ఓ డాక్టర్ శేషాద్రి, ఇతర అధ్యాపకులు పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లను ఘనంగా సత్కరించారు.



## తానాకాన్ 2025 - బ్రోచర్ ఆవిష్కరణ

కరీంనగర్ మే 12: తానా కాన్ – 2025 తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ 2025వ సంవత్సరానికి గాను కరీంనగర్ లోనీ స్థానిక ప్రతిమ హొటల్ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి జరుగుతున్న సన్నాహకాలలో భాగంగా ఈరోజు తానాకాన్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్ మాట్లాడుతూ మే నెల 24 25 తేదీలలో టి హెచ్ ఎ ఎన్ ఎ జ 2 కు సంబంధించిన ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల తానా లీడర్స్ సంయుక్తంగా తానాకాన్ 2025 ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి స్థానిక ప్రతిమ హొటల్ నందు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. ఇట్టి కాన్ఫరెన్స్ నందు మే 24వ తేదీ రోజున సి ఎం ఈ (కంటిన్యూవస్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే మే 25 వ తేదీ రోజున మధ్య చిన్న తరహా హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని ఇందులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ( సి ఈ ఏ), హాస్పిటల్ పర్మిషన్స్ (న్యూ అండ్ రెన్యువల్) ., పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, ట్రేడ్ లైసెన్స్, ఎస్. టి. పి., తదితర హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నాలుగు సీఎం ఈ క్రెడిట్ పాయింట్స్ ప్రతి డాక్టర్ కి అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు.



## యూనివర్సిటీల్లోని ప్రొపెసర్ పోస్టులన్నీ భర్తీ చేయాలి

### అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి

### విద్యా శాఖ కార్యదర్శి, కౌన్సిల్ ఛైర్మన్‌లకి టీజీడీఏ వినతి పత్రం

సికింద్రాబాద్, మే12 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్టంలోని అన్ని విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులన్నింటినీ ఒకేసారి భర్తీ చేయాలని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ (టీజీడీఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 400 పోస్టులనే భర్తీ చేస్తామంటూ లీక్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.13 ఏళ్లు గా యూనివర్సిటీ లో ప్రొఫెసర్స్ రిక్రూట్మెంట్ జరగక పోవడం తో డిపార్ట్మెంట్స్ అన్ని మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి లకు టీజీడీఏ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించి పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలో 3 వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 400 పోస్టులను భర్తీ చేస్తామంటూ వార్తలు రావడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటి కే 1000 పోస్టుల భర్తీకి జీవో నెంబర్ 21 ని జారీ చేయడం అన్యాయమని టీజీడీఏ సభ్యులు వాపోయారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3000 పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని సూచించారు. యూనివర్సిటీల్లో వెయ్యి పోస్టులనే భర్తీ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పారు. ఒక్కో యూనివర్సిటీకి వంద పోస్టులు కూడా రావని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఛైర్మన్ బాలకిష్టా రెడ్డి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టీజీడీఏ మాజీ అధ్యక్షులు డా. రమణ రావు, అధ్యక్షులు డా. పెద్దిరెడ్డి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డా. బొల్లం తిరుపతి, ప్రతినిధులు డా. రామ్ నర్సింహా గౌడ్, డా. పనకంటి భాస్కర్ రావు, డా. మహేందర్, డా. రామ నాయుడు, డా.విజయ్ కుమార్, డా. రాజు. డా. కరుణాకర్ రెడ్డి, డా. రాజేష్, డా. నర్సింహారాజ్ తదితరులు పాల్గొన్నారు.ం

## నేడు డయల్ యువర్ డిఎం

ఎల్బీనగర్, వాయిస్ టుడే: మిదాని డిపో పరిధిలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 11నుండి 12గంటల వరకు నిర్వహిస్తామని డిపో మేనేజర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ సమస్యలను తెలిపే ప్రయాణికులు ఫోన్ నెంబర్ 9959226139 లో సంప్రదించాలని ఆయన కోరారు.

# ఆపరేషన్ కగార్‌ను కొనసాగించాలి

### ఏబీవీపీ రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి నాయకులు

సికింద్రాబాద్,మే 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆపరేషన్ కగార్ ను కొనసాగించాలని పలు యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సూచించారు. అభివృద్ధికి ఆటంకాలు అయినటువంటి నక్సల్, మావోయిస్టులపై ఎందుకు ఉక్కు పిలికిలి బిగించరాదో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మానవత్వమా.. మావోయిస్టు మారణకాండ... అనే అంశంపై వివిధ యూనివర్సిటీల విద్యార్థి నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ డా. మాసాడి బాబురావు హాజరై మాట్లాడారు. వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన విద్యార్థి నాయకులు తమ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావుండకూడదనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కోరడం శోచనీయం అని అన్నారు. నక్సలైట్ల యొక్క చరిత్రను తెలియజేస్తూ ముఖ్యంగా వారి యొక్క రక్త దాహాన్ని తీర్చుకోవడం కోసం సామాన్య ప్రజలను వర్గ శత్రువులుగా భావిస్తూ వారి రక్తాన్ని కళ్ళజూడడమే వారి ఉద్దేశం అంటూ వర్గ శత్రువు యొక్క రక్తాన్ని కళ్ళ చూడని




వాడు నక్సలైటే కాదనేది వారి నమ్మకం అని ఎండగట్టారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు పెట్టుబడిదారులకు వ్యతిరేకమంటూనే సామాన్య కూలీలు ప్రయాణించే కాకతీయ ఎక్స్ప్రెస్ లోని రెండు భోగీలను తగలబెట్టడం, వారి సిద్ధాంతం నచ్చక వారితో దూరంగా ఉన్నవారిని ఇన్ ఫార్మర్ల నేపంతో తుద, ఎంతోమంది పోలీసు అధికారులను పొట్టన పెట్టుకోవడం, ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి నాయకులను హత్యగావించటం మావోయిస్టు, నక్సల్స్ మరణకాండకు ప్రతిరూపం అన్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినప్పటికీ నోరు మెదపని కొందరు కుహనా మేధావులు సెల్ఫ్ మేడ్ ఇంటలెక్చువల్ గా చలామణి అవుతున్న అర్బన్ నక్సలైట్లు, పౌర సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు నేడు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ శాంతి చర్చలు జరపాలంటూ బహిరంగ సమావేశాల్లో మాట్లాడడం రాజ్యంగాన్ని కించపరచడమే నని అన్నారు. నక్సల్స్ గా పనిచేసి జనజీవన స్రవంతిలో కలిసి నేడు ప్రజా సేవకులుగా ఎందరో ఎమ్మెల్యే, ఎంపీ, మినిస్టర్ లుగా పని చేస్తున్నారని అన్నారు. ఇంటలెక్టువల్స్ ముసుగులో ప్రభుత్వ జీతాలు, పెన్షన్లు తీసుకుంటూనే ప్రభుత్వంపైన తిరుగుబాటు చేసే నక్సల్స్కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాకమిషన్లోని ఉన్నతాధికారులు కూడా నక్సలైట్ల మద్దతుగా మాట్లాడం సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం శోచనీయమైన అంశం అన్నారు. ఇలాంటి నరహంతక నక్సలైట్లను ఏరి పారెయ్య డాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ స్వాగతిస్తుందని, ఆపరేషన్ కగార్ ను కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ టి.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు, స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, ఓయూ అధ్యక్షుడు దృహన్, రాష్ట్ర అధ్యకుడు జానారెడ్డి,రాజశేఖర్, శివ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు,జాతీయ మీడియా టోలీ మెంబర్ శ్రీహరి, ఆల్ యూనివర్సిటీ కో-కన్వీనర్ కృష్ణ,సతీష్, మల్లేష్, నిఖిల్, యూనివర్సిటీ నాయకులు తోట శ్రీనివాస్,శంకర్,కోటి, అన్ని విశ్వవిద్యాలయాల అధ్యక్ష కార్యదర్శులు, విశ్వ విద్యాలయాల నాయకులు పాల్గొన్నారు.







# ఘనంగా అరుణోదయ 50 వసంతాల పరిపూర్తి స్ఫూర్తి సభ

## అరుణోదయం సావనీర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, మే 12 (వాయిస్ టుడే ప్రతినిధి): అరుణోదయం 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అరుణోదయం స్ఫూర్తి సభను సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పోతుల రమేష్, మోత్కూరు శ్రీనివాస్ ల అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సభలో అరుణోదయ నాగన్న, విమలక్క, తమ్మారెడ్డి భరద్వాజ, మీనా కందస్వామి, బుర్ర రమేష్, దివి కుమార్ లు ముఖ్యులుగా పాల్గొన్నారు.

పెహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులందరికీ అరుణోదయం స్ఫూర్తి సభ శ్రద్ధాంజలి ఘటించింది. ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ భారత్ పాక్ మధ్య దీర్ఘకాల వినాశకర యుద్ధముగా పరినమించకుండా ఇరుదేశాలు చేసిన కార్పుల విరమణ ప్రకటనను స్వాగతిస్తూనే, ఇరు దేశాల్లో మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నాలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని సభ విజ్ఞప్తి చేసింది. పంచశీల ఆధారంగా ఇరుగు పోరుగు దేశాలతో సఖ్యతను, ప్రపంచ శాంతి లక్ష్యంగా ప్రయత్నాలను తీవ్ర చేయాలన్నారు. సామ్రాజ్యవాద దేశాలు తమ ఆయుధ వ్యాపారాన్ని పెంచుకోవడం కోసం యుద్ధ వ్యామోహాన్ని, తప్పుడు ప్రచారాలను తీవ్రం చేస్తాయన్నారు. దేశం పట్ల ఉన్న అభిమానాన్ని దేశభక్తి భావనను తప్పుడు లక్ష్యాల దిశగా రెచ్చగొట్టడంలో ఆయుధం కంపెనీలు ఉవ్విళ్లూరుతుంటాయనీ అన్నారు. మన దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి అటు విదేశీ సామ్రాజ్యవాదుల పట్ల ఇరుదేశాల్లోనే మతోన్మాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్దేశ ప్రజలకు ఈ సభ విజ్ఞప్తి చేసింది.

స్త్రీలు అందాల పోటీలు కాదు వారి ప్రతిభాపాటవాలు ప్రదర్శితం కావాలన్నారు. స్త్రీల అందాలను మార్కెట్ సరుకు గా మార్చడమో, అందాల పోటీలతో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడం ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదన్నారు. కాస్మోటిక్ ప్రపంచ ఉత్పత్తులకు దళారీ వ్యాపారుల ప్రయోజనాలు స్త్రీల ఆత్మ గౌరవాన్ని అందాల పోటీలు స్థాయికి గిలజార్చడాన్ని ఈ సభ ఖండిస్తుందన్నారు. పితృ స్వామ్య, భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుతున్న అరుణోదయ హైదరాబాదులో జరుగుతున్న అందాల పోటీలను తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. వీరనారి ఐలమ్మ రంగవల్లి మేడ్కో లాంటి పోరాట యోధులను సాహసాలను అందాల పోటీగా దిగజార్చే వద్దని ప్రభుత్వానికి తెలియజేస్తునామన్నారు సాంస్కృతిక సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అరుణోదయ పోరాడుతుందని చెప్పారు.

120 సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్ట్ గా కుదించడానికి భారత కార్మిక వర్గం ముక్తకంఠంతో ఖండిస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను చట్టంగా మార్చడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను నిరసిస్తూ మే 20న కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెకు అరుణోదయ స్ఫూర్తి సభ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తుంది అన్నారు. ఎక్కడికక్కడ కార్మికులతో భుజం కలిపి ఆడి పాడాలని పిలుపునిచ్చారు.

మధ్యభారత్ లోని చత్తీస్గఢ్లో ఆపరేషన్ కదా జార?ండ్లో ఆపరేషన్ క్లీన్ పేరు మీద ఆదివాసులపై జరుగుతున్న సాయుధ చర్యలను నిలిపేయాలని మావోయిస్టులు కోరుతున్నట్లు శాంతి చర్చలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని స్ఫూర్తి సభ తీర్మానిస్తుందన్నారు.

సాంప్రదాయ వృత్తి కళాకారులకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించి నెలనెలా గౌరవ వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో గడిచిన మూడు తరాల నాయకుల అభిప్రాయాలతో డాక్యుమెంటరీ నీ రూపొందించారు. 1974 నుండి ఇప్పటివరకు ప్రచురించబడ్డ అరుణోదయ ప్రణాళికను అరుణోదయం సావనీరు లో ముద్రించారు. అరుణోదయంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరితో శ్రావణి అభిప్రాయాలు పంచుకున్నారు మూడు తరాల నాయకుల అభిప్రాయాలతో ఒక డాక్యుమెంటరీ రూపొందించారు.

వెలువడి ప్రణాళికలోని ఉమ్మడి అంశాలను విశ్లేషించి ఉమ్మడి ప్రణాళిక తయారు చేసుకోవడానికి కమిటీ ని ఏర్పాటు చేసుకున్నారు. పర్యవేక్షణకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన కమిటీలు ప్రణాళిక రచన పూర్తి చేసుకున్న విషయాలను మూడు నెలల కాల పరిమితితో ప్రణాళిక కమిటీ పర్యవేక్షణ కమిటీ సమస్త కృషితో వీటిని ఆయా అరుణోదయ సంస్థలు కార్యవర్గంలో చర్చించి వాటి సూచనలు మార్పులు చేర్పుల ఆధారంగా ఫైనల్ ప్రణాళికను రూపొందించడానికి నిర్ణయించారు. నవంబర్ మా సంలో ఒక ఐక్యత మహాసభ నిర్వహించుకుని సభలోన ఐక్యతను ప్రకటించు కోవాలన్నారు. ఆ సభలోనే సర్వామోదంతో ఉమ్మడి అంగీకృత నాయకత్వం ఎన్నుకోవాలని, సంస్థల మధ్య ఇంటిగ్రిటీ ఎదుగుతున్న క్రమంలో దాన్ని డెమోక్రటిక్ ఫంక్షన్ అభివృద్ధి చేసుకొని ఏకైక సంస్థగా కొనసాగించడానికి మార్గం సుగమం చేసుకోవాలన్నారు. విభేదాలను కలిసి ఉండే సవుద్భావ వాతావరణంలోనే ఐక్య అరుణోదయ నిర్మాణం జరుగుతుందని ఆశాభావం స్ఫూర్తి సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జయధీర్ తిరుమల్ రావు, ఏకే ప్రభాకర్, కొల్లాపురం విమల, రామ్ సత్తయ్య, అంబికా ఎనిశెట్టి, శంకర్, పోతుల రమేష్ మోత్కూరు శ్రీనివాస్ ప్రొఫెసర్ లక్ష్మి ప్రొఫెసర్ కాసిం రచయిత బిఎస్ రాములు రచయిత జిలకర శ్రీనివాస్ ఉష ఎస్ దాని జూపక సుభద్ర కాకి భాస్కర్, రాష్ట్రంలోని పలువురు విప్లవ సంఘాల నాయకులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్మిక వర్గం హక్కుల రద్దుకే లేబర్ కోడ్స్!

ఖమ్మం ఆర్సి మే 12 ( వాయిస్ టుడే) : కార్మిక వర్గం హక్కుల రద్దుకు ఉద్దేశించిన లేబర్ కోడ్స్ ను ప్రతిఘటించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం సందర్భంగా ఖమ్మం నగరం లెనిన్ నగర్ లోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏప్రిల్ 12న (సోమవారం నాడు) ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సుభాహన్ అధ్యక్షతన జరిగిన విస్తృత కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాతీయ కమిటీ ప్రచురించిన గోడపత్రికలను ఆవిష్కరించి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ




దేశ ప్రజల సహకారంతో శ్రామిక వర్గం నిర్మించుకున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తున్నదని. లాభాల బాటలో ఉన్న కీలకమైన పరిశ్రమలతో సహా ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటిని కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా 24 శాతం నుండి 100 శాతం వరకు తెగ నమ్ముతున్నది. దేశ సంపదను, సహజ వనరులను, ఇతర ప్రజా ఆస్తులను కాపాడాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలదని. కానీ అందుకు భిన్నంగా వాటిని లూటీ చేసుకోవడానికి కార్పొరేట్ శక్తులకు చట్టబద్ధ అవకాశాలు కల్పిస్తున్నదని. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కార్పొరేట్ సంస్థలకు పణంగా పెట్టి, శ్రామిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా దోచుకోవడానికి మరిన్ని అదనపు లాభాలను పోగేసుకోవడానికి పని గంటల భారాన్ని పెంచడానికి సిద్ధమైంది. దేశంలో కార్పొరేట్ సంస్థల పరిశ్రమలకు స్వేచ్ఛ వ్యాపారానికి మరిన్ని లాభాలు పొందడానికి వాటి ఆస్తుల సంపద రక్షణకై కార్మిక సమ్మెలు సంఘాలు లేని కట్టు బానిసలుగా పనిచేసే శ్రమజీవులు కార్పొరేట్ రంగానికి కావాలి కనుక కార్పొరేట్ సంస్థల ప్రతినిధిగా ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం 29 రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చింది వాటి అమలుకు పూనుకున్నదని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మిక వర్గం యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి సమ్మెలు చేయడానికి తరంగా ఉంటుంది కార్మిక వర్గ సంక్షేమం వారి హక్కులు సౌకర్యాలు యాజమాన్యం దయాదక్షిణలపై ఆధారపడి ఉంటుంది.

కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు అమలులో ఉన్న నేటి స్థితిలోనే కార్మిక వర్గానికి ఉద్యోగ, ఉపాధి భద్రత, సాంఘిక భద్రత లేదు. నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కార్మికుల ఇతర అవసరాల కు అనుగుణంగా కనీస వేతనాలు లేవు 90 శాతం అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి హక్కులతో పాటు ఇతర చట్టబద్ధ హక్కులు లేవు. ఆశ అంగన్వాడి మిడ్ డే మీల్స్ లాంటి స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించలేదు వారికి కనీస వేతనం సాంఘిక భద్రత లేదు ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో సంస్థల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్మినెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా నియమిస్తున్నాయని ఎస్ ఈ జెడ్ స్టార్ట్ ఆఫ్ కంపెనీలు మాల్స్ తదితర సంస్థల్లో కార్మిక చట్టాల అమలుకు మినహాయింపులు ఇచ్చాయి. కార్మికులను కట్టు బానిసలుగా దిగజార్చి కరోనాకాలం నుండే అనేక రాష్ట్రాల్లో 10/ 12 గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారని ఈ పరిస్థితుల్లో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తే ఎనిమిది గంటల పని దినం చట్టబద్ధంగానే రద్దయి 12 గంటల పని దినం అమల్లోకి వస్తుంది. యూనియన్ ఏర్పాటు చేసుకుని హక్కు,యాజమాన్యం/ ప్రభుత్వం తో నెగోషియేషన్ చేసే హక్కు లను కోల్పోతాం. అందువలన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా మే 20న జరగనున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న జిల్లా నాయకులు బోడ నాగేశ్వరరావు, గౌని మోహన్ రావు,మాధవరావు, ఉప్పలయ్య,రాములు, వీరస్వామి,జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొరివీల్లేకుండా దరాఖాస్తు దారులందరికీ రుణాలివ్వాలి

### బ్యాంక్ అధికారులు జోక్యం వద్దు, ప్రభుత్వ అధికారుల ముద్దు...

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య...

సికింద్రాబాద్, మే 12 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఏ కొరివిల్లేకుండా సబ్సిడీ రుణాలు ఇవ్వాలనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్ బీసీ భవన్ లో నిరుద్యోగ జేఏసీ ఛైర్మెన్ నీల వెంకటేష్, నాయకులు రాజు నేత అధ్యక్షత న13 బీసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలను అడియాశలు చేయొద్దనీ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే ఈ పథకానికి 6000 కోట్లను ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు కేటాయిస్తామని ప్రకటించిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 లక్షల 25 వేల 441 మంది యువత దరఖాస్తులు చేసుకున్నారనీ, అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోవనీ, నిధుల్ని 15 వేల కోట్లు పెంచి కేటాయించి అందరికీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పథకంలో గందరగోళ పరిస్థితి ఏర్పాటైనట్టు అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, జిల్లా మండల స్థాయిలో వెరిఫికేషన్ల పేరిట నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రీ వెరిఫికేషన్ పేరిట ఒక పక్క యువతను కార్యాలయాలకు చుట్టూ తిప్పించుకుంటున్నారని, సిబిల్ స్కోర్ అనే శరతు వల్ల లక్షల మంది యువత దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయన్నారు. యువత కు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం పక్క చెబుతూనే మరోపక్క లేనిపోని షరతులు విధించి వారి ఉపాధి అవకాశాల కు గండి కొట్టడం మంచిది కాదన్నారు. మరో పక్క రుణాల సెలక్షన్ ప్రాసెస్ లో బ్యాంకు అధికారులు అనేక కొరివీలు పెడుతున్నారని బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వ అధికారులే పరిశీలించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకంలో ఏ రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ ,బీసీ యువతకు రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు. రుణాల విషయంలో సిబిల్ స్కోర్ ను పరిగణలోకి తీసుకోవద్దనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు చెరుకు మణికంఠ, గొరిగె మల్లేష్, అంజి, పగిళ్ల సతీష్, అనంతయ్య, రాజేందర్, బాలయ్య, కౌశిక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరుగుపై కూర్చొని.. అర్జీలు స్వీకరిస్తూ.. కటిక నేలపై కూర్చొని.. కష్టాలు తెలుసుకుంటూ..

### ఆదివాసీ జనంతో మమేకమైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### పూర్తిగా అటవీ ప్రాంతంలో కొనసాగిన పర్యటన

### రూ.2.47 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సత్తుపల్లి ఆర్సి మే 12 ( వాయిస్ టుడే): పూర్తిగా అటవీ ప్రాంతం.. ఖమ్మం నుంచి 160 కిలోమీటర్ల దూరం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నుంచి 34 కి. మీ. దూరం.. అంతా దట్టమైన ప్రాంతం గుండా.. పెద్ద వాగు, అనంతారం, చిన్న వాగు, కట్లంవాగు..ఇలా వాగులూ.. వంకలూ దాటుకొని ఆదివాసీ గూడేల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రాఘురాం రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మారుమూల ఆదివాసీ పేరాయిగూడెం రూ. 1.40కోట్లు, చెన్నాపురంలో రూ. 1.07 కోట్లు.. మొత్తం రూ.2.47 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా..పేరాయిగూడెం గ్రామ పంచాయతీ వద్ద అరుగుపై ఎంపీ రఘురాం రెడ్డి కూర్చొని గ్రామసభ నిర్వహించారు. చెన్నాపురం గ్రామంలో గ్రామ సెంటర్ లో సీ సీ రోడ్లను ప్రారంభించి.. అక్కడ నేలపై వేసిన పట్టాపై కింద కూర్చొని ఆదివాసీల యోగక్షేమాలు తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వేలాది కోట్లను వెచ్చిస్తోందని చెప్పారు. వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### మంచో పరసోదమ్..అంటూ కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. ఏలూరు జిల్లా సరిహద్దులో గల తమ గ్రామాలకు వచ్చి, నిధులు కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ రామ సహాయం రెడ్డికి ఆయా గ్రామాల ఆదివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతవరకు యే ఎంపీ తమ వద్దకు రాలేదని తెలిపారు. మంచి పరసొదమ్.. సార్ అంటూ ( చాలా ధన్యవాదాలు).. అంటూ ఆదివాసి భాషలో కృతజ్ఞతలు తెలిపారు.





## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం సోమవారం రోజున సాయంత్రం ముల్కనూర్ గ్రామ శివారులో నరతహరి తండాకి వెళ్ళే దారిలో ఒక వ్యక్తి గంజాయి కలిగి ఉన్నాడని నమ్మదాగిన సమాచారం మేరకు, ముల్కనూర్ ఎస్సై, తన సిబ్బంది పైన తెలిపిన ప్రదేశానికి వెళ్ళగా, అక్కడ ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి పారి పోవుటకు ప్రయత్నం చేయగా, వెంటనే పోలీస్ వారు అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా, తన పేరు మాడుగుల ప్రజ్వల్ %యా/శీ% రమేష్, వయస్సు: 19 సం. లు, అని తెలిపి తాను ఒక సంవత్సరం క్రితం నుండి గంజాయి తగుతున్నాను, నాకు గంజాయి అవసరం అయినప్పుడు పంజాల సిద్ధార్థ %యా/శీ% కుమార్, వయస్సు: 21 సం. లు, హుజురాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లి గ్రామానికి చెందిన అతని వద్ద నుండి కొనుక్కొని వచ్చి మా ఇంట్లో ఎవరికి తెలియకుండా దాచిపెట్టి తాగే వాడిని అదే క్రమం లో ఈ రోజు 5 పాకెట్ ల గంజాయి ని సిద్ధార్థ వద్ద తెచ్చుకొని, నేను తరచుగా గంజాయి తాగే స్థలం మా గ్రామ శివారులో నరహరి తండ రోడ్డు కు కొంత దూరం లో మామిడి చెట్టు వద్దకు వెళ్ళి తాగుదామని ఇక్కడ ఉండగా పోలీస్ వారు నా వద్దకు వస్తుండగా వారిని చూసి, దొరుకుతాననే భయంతో నేను అక్కడి నుండి పారిపోతుండగా పోలీస్ వారు నన్ను పట్టుకున్నారు అని తెలిపినాడు. సోమవారం రోజు నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించామని ఎస్సై సాయిబాబు తెలిపారు .



## ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలం భూపతి పూర్ లో శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో దేవి దేవేరుల ప్రతిమాలతో అలంకరణతో మాత సామెత శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే రేపటి కార్యక్రమాలు జాతర, మరియు అన్నదానం సాయంత్రం రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలోఅర్చకులు తిరునగరి వెంకట గోపాల్, రామకృష్ణ, శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపిపి యాచమనేని మహేశ్వర్ రావు, గుర్రం మహేందర్ గౌడ్, జాతర నిర్వాహకులు నూకల గంగాధర్, బోగ రాజశేఖర్, వంశీ మరియు గ్రామ యువత, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో కొనసాగుతున్న లవ్ జిహాద్

**వితంతు మహిళల ఆస్తిని కాజేసిన కొందరు**

**త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తాం**

**బిజెపి మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో లవ్ జిహాది పేరిట హిందూ యువతులను, వివాహితలను మాయ మాటలతో లొంగదీసుకుంటూ హిందువుల జీవితాలను నాశనం చేస్తున్నారని బిజెపి మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ముస్లిం యువకులు హిందూ మతానికి చెందిన యువతులను, వివాహితులను మాయమాటలతో ప్రేమ పేరుతో నమ్మించి వారి యొక్క జీవితాలను నాశనం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా వారి ఆస్తులను కాజేసి దాంతో పబ్బం గడుపుతున్నారని పేర్కొన్నారు. వారి వెనక ఉన్న కొన్ని రాజకీయ, వివిధ వర్గాల వ్యక్తుల శక్తులను త్వరలోనే బయట పెట్టడం జరుగుతుందని వారు కాజేసిన ఆస్తిని మొత్తం వెనక్కి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. అమాయకుల కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే వారి పూర్తి వివరాలను మీడియా ముందు ప్రవేశపెట్టి వెల్లడించడం జరుగుతుందని స్పష్టం చేశారు. హిందువుల తల్లిదండ్రులు పిల్లలను కాపాడుకునే బాధ్యత మనపైన ఉందని ఏమాత్రం అనుమానం వచ్చిన బిజెపి పార్టీ నాయకులకు తెలుపాలని వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న కేకే మహేందర్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు. అక్కడ తీర్థప్రసాదాలను స్వీకరించారు. అల్మాస్పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని సిద్ధోగం మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రావలసిందిగా గౌడ సంఘం ప్రతినిధులు ఆహ్వాన పత్రిక అందజేయగా మహేందర్ రెడ్డి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని పని ఒత్తడుల వల్ల సోమవారమే దర్శించుకున్నారు. ఆయన వెంట గౌడ సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. ఘణంగా బోనాల పండుగ అల్మాష్ పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పుట్టకు దని పోయుట, గౌడ సంఘం మహిళలు ఇంటికో బోనం చొప్పున బోనం ఎత్తుకొని పోచమ్మ బోనాల పండుగ కన్నుల పండుగ నిర్వహించారు, పోచమ్మ తల్లికి నల్ల పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లంద వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. గౌడ సంగం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం ఎత్తి ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి తల్లికి నైవేద్యాన్ని సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుల్లతో శివసత్తుల పూనకాల మధ్య పోతరాజుల విన్యాసాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే12: సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్స్లెన్స్ పురస్కారం

**షిల్లాంగ్ లో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే12: బహుముఖ విస్తరణ ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తరఫున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మరియు ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు.

షిల్లాంగ్ లో ప్రదానం చేసిన అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ సంస్థ సీఎండీకి అందజేశారు. సింగరేణి సీఎండీగా ఎన్.బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని ముందుకు తీసుకెళుతుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. 25వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, మే 12 ( వాయిస్ టుడే): ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన జయమ్మ ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ముందు తన పేరు వచ్చిందని, తర్వాత తొలగించారని తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

నాగులవంచ రెవెన్యూ గ్రామానికి చెందిన జి. రాములు తనకు సర్వే నెంబర్ 279ఆ/1/1 లో ఎకరం 10 గుంటల భూమి ఉందని, నాగులవంచ చొప్పకట్లపాలెం రోడ్డు 4 అడుగుల ఎత్తులో వేస్తున్నారని, దీనివల్ల తన భూమితో పాటు 100 ఎకరాలకు పైగా పంట నష్టం జరుగుతుందని, పంట పొలాలు వర్షపు నీరుకు మునిగిపోకుండా తూములు వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన రామారావు తాను దివ్యాంగ నిరు పేదనని ఎంఏ, బీఈడి పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాంను సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు



ఖమ్మం ఆర్సి మే 12 ( వాయిస్ టుడే): ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఆదివారం ఖమ్మం కు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం సార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , స్వరూప , ధనలక్ష్మి , అనంతలక్ష్మి , పద్మ లు కలిసి సన్మానించారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు నెరవేరుస్తా అన్న హామీలు 250 గజాల స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , పించలను ఇచ్చే విధంగా ఉద్యమకారుల తరఫున ప్రభుత్వంతో మాట్లాడి అమలయ్యే విధంగా చూడాలని కోరారు .

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి పొంగులేటి





ఖమ్మం, మే - 12 ( వాయిస్ టుడే): మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 నీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రైయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.

అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మనిషి చరిత్ర ఉన్నంతవరకు గౌతమ బుద్ధుడు ఉంటాడు

## రాజనీతి పితామహుడు గౌతమ బుద్ధుడి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే12: ప్రపంచవ్యాప్తంగా బౌద్ధులు, భారతదేశంలోని బహుజనవాదులు తమ సాంస్కృతిక రాజకీయ పండుగగా నిర్వహించుకునే రోజు బుద్ధ జయంతి. బుద్ధుని స్మరిస్తూ కొత్తగూడెం కేంద్రంలో ఏర్పాటు చేసిన బుద్ధ జయంతి కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... రాజనీతికి శాస్త్రీయ దృక్పథాన్ని, నైతిక, తాత్విక గుణాలను జోడించి, సైన్యాన్ని నిర్మించి, రక్తపాతం లేకుండా సామాజిక రుగ్మతల పై జ్ఞాన యుద్ధం చేసి నైతిక సమ సమాజాన్ని, ఆదర్శ వాదాన్ని, మానవత్వాన్ని, స్వేచ్ఛ, కరుణను సుస్థిరం చేసే మానవ మనుగడ మార్గ నిర్దేశకుడు, శాంతి ప్రదాత, తాత్విక, రాజకీయ గురువు భగవాన్ గౌతమ బుద్ధుడు. జంబుద్వీపంగా పిలవబడే ప్రాచీన భారతదేశంలో కపిలవస్తు అనగా ప్రస్తుతం నేపాల్ రాజ్య లుంబిని నగరంలో శుద్ధోధనుడు, మాయా దేవికి జన్మించిన శాఖ్యా వంశ యువ రాజు. పినతల్లి గౌతమి పెంపకంలో గౌతముడయ్యాడు. యశోదరతో వివాహం చేసుకొని రాహులుడు అనే కొడుకుకు జన్మనిచ్చాడు. ప్రజల మానసిక రుగ్మతలకు, సామాజిక అసమానతలకు పరిష్కారం కొరకు రాజ్యాన్ని విస్మరించి గణరాజ్యాల ప్రాచీన సాంస్కృతిక రాజకీయ వారసత్వం అందిపుచ్చుకున్నాడు. సింధు నాగరికత కాలం నాటి నైతిక విలువలు, సంఘ నియమాలను ప్రతిబింబించేలా బుద్ధుని బోధనలు ఉంటాయి. సమాజంలో అలజడులు సృష్టించి అనైతిక, అసమానతలు, హింస వాదంతో రాజ్యం చేస్తున్న ఆర్యుల పైన సిద్ధాంతపురమైన ప్రతి వాద దాడితో దండెత్తిన ధర్మ యోధుడు. బాధితులకు, మూలవాసులకు రాజ్యాన్ని అందించే సిద్ధార్థుని మహా బోధనలు, ప్రేరణ, స్మరణ నేటికీ బహుజన వాదానికి దిక్సూచి. సామ్రాట్ అశోక చక్రవర్తి బుద్ధుని సాంస్కృతిక నేపథ్యాన్ని ప్రేరణగా తీసుకొని దుఃఖము లేని సమతా రాజ్యాన్ని స్థాపించాడు. అందుచేత రెండవ బుద్ధుడిగా కీర్తి గడించాడు. నాలుగు సింహాలు, ధర్మచక్రం వంటి స్మారక చిహ్నాలు రాజ్యాంగ మౌలిక సూత్రమైన సమతా రాజ్య నియమాలు మీ దేశ పౌరులకు రక్షణ వలయాలుగా ఆ వారసత్వ జ్ఞానాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలోనూ, తన రచనలలో పొందుపరిచారు.

అటువంటి వరసత్వ ఆత్మజ్ఞానంతో, 90% బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు ఈ దేశంలో విద్య, ఉపాధి, సంపద, అధికారం దూరం చేసిన కొన్ని వర్గాల స్వార్థపూరిత రాజకీయాలపై భగవాన్ బుద్ధ మొదలుకొని కాన్షీరాం వరకు అలుపెరగని పోరాటం చేసి రాజ్యాంగఫలాలను అందరికీ అందే విధంగా ప్రజాస్వామ్య గణతంత్ర పాలన 100% అమలు జరగాలంటే రాజ్యాధికారాన్ని అందుకునే దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు చైతన్యం కావాలని పిలుపునిస్తూ

కొత్తగూడెం కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ నందు గల రావిచెట్టు వద్ద బుద్ధుడి ప్రతిమను ప్రతిష్టించుటకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా బీసీ సంఘాల జేఏసీ నాయకులు మల్లెల రామనాథం, బహుజన నాయకులు యర్ర కామేష్, న్యాయవాది మారపాక రమేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకివీడు ప్రసాద్ రావు, మహేష్ తదితర బహుజనవాదులు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు.




## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను, రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే12: కేంద్రంలో ఉన్న బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తుందని ఇది యావత్ కార్మిక వర్గానికి చాలా నష్టదాయకమని ఆయన వివరించారు. కార్మికులకు ఉరితాడుగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో వివిధ రంగాల జనరల్ బాడీ మరియు గ్రూప్ మీటింగ్లలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, స్వాతంత్రం కంటే పూర్వమే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తీసివేసి బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా వారికి కొమ్ము కాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, ఇది కార్మికులకు చాలా నష్టదాయకమని అలాగే 8 గంటల పని దినాలు తీసేసి 12 గంటలు పని దినాలు అమలు చేయాలని చెప్పి ప్రయత్నం చేస్తుందని సంఘం పెట్టుకొని సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తుందని దీనివల్ల మరింత శ్రమదోపిడి పెరిగి కార్పొరేట్ సంస్థలకు మరిన్ని లాభాలు తెచ్చిపెట్టే చర్య ఇదని ఆయన విమర్శించారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా తను అణువులైన అదా అని అంబానీలకు కట్టబెట్టాలని చూస్తుందని భారత దేశ నవరత్నాలాంటి కంపెనీలను అమ్మ చేయాలని చెప్పి చూస్తుందని, ఈ దేశ సంపదను సార్వభౌమత్వాన్ని, నాశనం చేయడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వం చూస్తుందని ఆయన విమర్శించారు. ఈ విధానాలను విటనాడి లేబర్ కో డ్ లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో యావత్ కార్మికులోకం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ సదస్సులో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న వివిధ రంగాల కార్మికులు, పాల్గొన్నారు.



## నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి!

రాయికల్ ( వాయిస్ టుడే): నిస్వార్ధంగా రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి అని సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెమొంటో,సాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సుల ఆప్యాయత రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందన్నారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో,మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సులో సేవ గుణం కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, లయన్స్ సభ్యులు వాసం ప్రసాద్,ఆడెపు రాంప్రసాద్,బొమ్మకంటి నవీన్,సాంబారు శ్రీనివాస్,డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ అనిల్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ



రామకృష్ణాపూర్ మే 12 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కుర్మ సురేందర్, నాయకులు కుర్మ సుగుణాకర్ ల నాన్న కుర్మ రామయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధార్యాన్ని కల్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, పలిగిరి కనకరాజు, కనకం వెంకటేశ్వర్లు కొక్కుల సతీష్ ,ఆకుల వెంకటస్వామి, బోనగిరి రవీందర్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిఐటియు జిల్లా నాయకులు రుద్రకుమార్ అల్లి దేవేందర్

చేవెళ్ల.. మే 12(వాయిస్ టుడే)మొయినాబాద్ మండల పరిధిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో సిఐటియు ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ స్టాఫ్ కు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జాజాల రుద్రకుమార్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం డ్రైవర్లు క్లీనర్స్ ఆయఅమ్మల వేతనాలు చెల్లించకుండా ప్రవేట్ ఇంటర్నేషనల్ స్కూల్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ జీవో.నెంబర్ 25 ప్రకారం వారికి వేతనాలు చెల్లించకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. ప్రైవేట్ ఇంటర్నేషనల్ స్కూల్స్ జీవోల ప్రకారం వేతనాలు చెల్లించడం లేదు కార్మికులకు గుర్తింపు కార్డులు నెలాంతర సెలవులు, క్యాజువల్ లీవ్స్ అమలు చేయడం లేదు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పల్లవి స్కూల్ యాజమాన్యం కార్మికుల శ్రమను దోచుకుంటుందని అన్నారు. వెంటనే కార్మిక శాఖ అధికారులు స్పందించి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ను విజిట్ చేయాలని కార్మికుల సమస్యలను తెలుసుకొని కార్మికులకు వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐ టియు ఆధ్వర్యంలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మోయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ముంజగల ప్రభుదాస్ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చేవెళ్ల.. మే 12(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్‌పల్లి వార్డులో గల పురాతన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. భజనమండలి సభ్యులు ఆలయ ఆవరణలో భజనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ వ్యాపారస్తుడు హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## దేశ రక్షణకై అందరూ కులమతాలకు అతీతంగా కట్టుబడి ఉండాలి

### – పట్టణ సీఐ వరగంటి రవి



జమ్మికుంట మే 12 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ సీఐ వరగంటి రవి మాట్లాడుతూ ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న సంఘటనలకు సంబంధించి కులమతాలకు అతీతంగా అందరూ దేశ రక్షణకై కట్టుబడి ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని మరియు వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## వైద్య సేవలో నర్సులు కీలకం



వాయిస్ టుడే తొర్రూరు మే 12: వైద్య సేవల్లో నర్సుల పాత్ర ప్రముఖమైందని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుగుణాకర్ రాజు మాట్లాడుతూ రోగుల సేవలో తరించిన మహోన్నత వ్యక్తి నైటింగేల్ అన్నారు. ఆమె చేసిన సేవలకు పురస్కారంగా నైటింగేల్ జన్మదినాన్ని అంత ర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నర్సింగ్ వృత్తి కాదని, అదొక బాధ్యత అని, నర్సింగ్ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరు ధన్యులన్నారు. డాక్టర్ల కంటే నర్సులే రోగులతో ఎక్కువ సమయం గడుపుతారన్నారు. రోగికి అవస రమైన సేవలందించడంలో నర్సులే కీలకమని, వారిని గౌరవించడం మన ధర్మమని ఆమె తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నర్సులు చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి జ్వలిత , మీరాజ్, ప్రియాంక, మానస, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రతిభను కనబరిచిన శ్రీ నలంద విద్యార్థులను అభినందించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వాయిస్ టుడే తొర్రూర్ మే 12 : తొర్రూరు పట్టణంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పదవ తరగతి విద్యార్థులను పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, SSC 2024-25 అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన దేవరకొండ శ్రీ వర్షిని (583/600), తుమ్మనపల్లి సంజన (578/600), గొట్టిముక్కల మౌనిక (575/600)లను అభినందించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పై చదువులలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి తొర్రూర్ పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్లో మీకు ఆసక్తి ఉన్న గ్రూపులో ఎంపిక చేసుకొని క్రమశిక్షణ, పట్టదలతో మీరు అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శాలువా, మెరిట్ సర్టిఫికెట్ తో విద్యార్థులకు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం డీఈవో, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్, తొరూర్ ఎంఈఓ, పాలకుర్తి ఎంఈఓ, కొడకండ్ల ఎంఈఓ, రాయపర్తి ఎంఈఓ, ప్రభుత్వ హెడ్మాస్టర్లు, ప్రైవేట్ కాలేజీ ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పుష్కరాలకు తొరూర్ నుండి బస్సులు



వాయిస్ టుడే తొర్రూర్ మే 12 : తొర్రూర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈనెల 15వ తేదీ నుండి కాళేశ్వరంలో జరుగు సరస్వతి పుష్కరాలకు తొర్రూరు డిపో నుండి ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థంనడపబడుతున్నాయని తొర్రూర్ డిపో మేనేజర్ శ్రీమతి. వి. పద్మావతి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు కావున తొర్రూరు పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకని సరస్వతిపుష్కర స్నానం చేసి కాళేశ్వర స్వామిని దర్శనం చేసుకోగలరని కోరారు.

## దుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజాలు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం మహితాపూర్ లో దుర్గ దేవి ఆలయంలో భారతదేశానికి, దేశ సైనికులకు ఉగ్రవాదుల వలన హానీ మరియు ప్రాణా నష్టం జరగకుండా భారతదేశం సర్వ శుభములతో భారత్ విజయకేతనం ఎగురవేయాలని, ఉగ్రవాదులు అంతం కావాలని,దేశ సరిహద్దుల్లోని జవాన్ లకు లోకమాత దుర్గాదేవి ఆశీస్సులను ఉండాలని ఆకాంక్షిస్తు ఆలయంలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి మూలవిరాట్ కు నూట ఎనిమిది కలశలతో పంచామృతాల అభిషేకాన్ని అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి సందర్భంగా అర్చకులు మాట్లాడుతు మహిషాసుర మర్దిని అవతారం ఎత్తి రాక్షసులను పతనం చేసిన అమ్మవారి అనుగ్రహంతో భారత జవాన్ లు ముష్కరులను ఏరివేయాలన్నారు..అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భూస గంగ మల్లయ్య, సభ్యులు బాలయ్య,లింగారెడ్డి, గంగారం,శ్రీనివాస్,జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి,తిరుపతి, భక్తులు పాల్గొన్నారు.